ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 145
పేజీలు : 3
శనివారం
20.12.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## డిసిసి బ్యాంక్ చైర్మన్ గా జిల్లా కలెక్టర్

**టి మీడియా, డిసెంబర్ 19 , ఖమ్మం:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలునేపథ్యం లో డిసిసి బ్యాంక్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

## ఎల్ పీ జీ ఏజెన్సీల

# చట్ట ఉల్లంఘన





- ముందు వరుసలో హేపీ గ్యాస్
- నివాసాలు మధ్య గౌడాన్, స్టాక్ లు







**టి మీడియా, డిసెంబర్ 19, ప్రత్యేక ప్రతినిధి :** అత్యంత ప్రమాదకర వ్యాపారం చేస్తున్న ఎ ల్ పీ జీ గ్యాస్ ఏజెన్సీ లు పేలుడు పదార్థాల చట్టం 1884, గ్యాస్ సిలెండర్ నియమాలు 2004/2016 సైతంఉల్లంఘనచేస్తున్నారు. తమకున్న చిన్న పాటి అధికారం వినియోగించి కొంత మంది అధికారు లు ఎన్ ఓ సి జారీ చేయటం ద్వారా అత్యంత ప్రమాధాకర పరిస్థులు కు తెరలేపు తున్నారు.ఫలితం నివాసాలు, విద్యసంస్థలు, మధ్య అధికారిక గౌడాన్ లు,విద్యాసంస్థ లు,రద్దీ ప్రాంతాల్లో అనధి కార స్టాక్ పోయింట్లు వెలిసాయి.

### చట్టం పరిశీలిస్తే.

పేలుడు పదార్థాల చట్టం, 1884 (4)లోని సెక్షన్‌లు 5, 7 ద్వారా అదికారిక గౌడా న్ లు ఏర్పటు చేయడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయి అని ఎ ఎన్ ఓ సి స్థానిక కలక్టర్ ఆదేశాలు తో అధికారాలు పరిశీల న చెసి ఎన్ ఓ సి కి ప్రతీ పాధన (ఇబ్బంది లేదు) చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది.సహజంగ జిల్లా స్థాయిలో సివిల్ సుప్లై అధికారు లు పోలీస్,ఫైర్ వారితో కల్సి ఇవి చూస్తున్న రు. ఇక్కడే అక్రమం కు బీజం పడుతోంది.

### 2016 గ్యాస్ సిలెండర్ నిల్వ నిబంధన లు ప్రకారం

భారతదేశంలోని %ఖ్రా+% గోడౌన్లకు 100 కిలోల కంటే ఎక్కువ సిలిండర్లను నిల్వ చేయడానికి లైసెన్స్ తప్పనిసరి. సరైన వెంటిలేషన్, స్పష్టమైన భద్రతా దూరాలు (ఉదా., సరిహద్దు నుండి 7 మీ.), అగ్నిమాపక భద్రత నిర్దిష్ట షెడ్ కొలతలు (ఉదా., 8000 కిలోలకు 80 చదరపు మీటర్లు) వంటి భద్రతాప్రమాణాలకుకట్టుబడి ఉండాలి. ఈ ప్రక్రియలో వివరణాత్మక డ్రాయింగ్‌లు, భూమి పత్రాలతో పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం మరియు జిల్లా అథారిటీ ఎన్ ఓ సి పొందడం, సురక్షితమైన నిల్వ, నిర్వహణ మరియు లీక్‌లను నివారించడం వంటివి ఉంటాయి.

మిగతా 2లో...

## షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు

**-మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-సీతారామ డిస్ట్రీబ్యూటరీ పనులపై దృష్టి**



**టి మీడియా, డిసెంబర్ 19 , ఖమ్మం:**నగరంలో చేపట్టిన అభివ ృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివ ృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు.ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీక ృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీక ృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హెూటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివ ృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివ ృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు

మిగతా 2లో...



## సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేత

**టి మీడియా, డిసెంబర్ 19 ,అశ్వారావుపేట :**నియోజక వర్గంలోని పేదలు వివిధ రోగాల బారినపడి అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం అశ్వా రావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కనబరుస్తున్నారు. ఈ క్రమంలో ఆయన హైదరాబాద్ లోని తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం (సెక్రటేరియట్) లో ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) కోసం స్వీకరించిన 130 దరఖాస్తులను శుక్రవారం సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు.ఈ సందరరేగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వం నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## సైన్స్ మ్యూజియం ప్రారంభించేది ఎన్నడు

### కొట్లాది రూపాయల వెచ్చించిన... ప్రయోగాలు సున్న



**టి మీడియా, డిసెంబర్ 19 , ఖమ్మం :** సైన్స్ మ్యూజియంని తక్షణమే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు త ్ క ్ ్ణ ఎ ్ ం ప్రారంభించాలని ఇటికాల రామక ృష? ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇటికాల రామక ృష? పాల్గొని మాట్లాడుతూ పాత డీఈవో కార్యాలయం లోని సర్వ శిక్ష అభియాన్ గదులను సైన్స్ మ్యూజియానికి కేటాయించి సంవత్సర కాలమైనా ప్రారంభోత్సవానికి ఇప్పటివరకు నోచుకోలేదని అన్నారు. సంవత్సరకాలం క్రితం సర్వ శిక్ష అభియాన్ భవనంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేసి దాతల సహకారంతో కోటిన్నర రూపాయలకు పైగా విరాళాలు సేకరించి సైన్స్ పరికరాలను కొనుగోలు చేశారన్నారు. ఎంతో విలువైన ఫిజిక్స్, బయలాజికల్ సైన్స్ పరికరాలను కొనుగోలు చేసి ఈ సైన్స్ మ్యూజియంలో ఉంచారని, గత సంవత్సర కాలంగా ఈ మ్యూజియాన్ని ప్రారంభోత్సవం చేయకపోవడంతో సైన్స్ పరికరాలు ఉన్న గదులకు తాళాలు వేశారు.

మిగతా 2లో...

# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు

అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర?ంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిరి?త షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృథా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు.నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## 19-12-15@మధిర

**యూరియా బుకింగ్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**సహాయ వ్యవసాయ సంచాలకులు.. ఎన్. విజయ చంద్ర**



**టి మీడియా, డిసెంబర్ 19 , మధిర :** రైతులు ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండకుండా,సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న యూరియా బుకింగ్ యాప్ ఈ నెల 20 నుంచి అమల్లోకి రానుందని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ విజయ చంద్ర తెలిపారు.

## ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ

**టి మీడియా, డిసెంబర్ 19 , ఖమ్మం:** ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అదుతేమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు.




డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపేంద్రను అభినందించిన మాజీ ఎంపీపీ సామినేని

**టి మీడియ,డిసెంబర్ 19, ముదిగొండ :** మండల కేంద్రమైన ముదిగొండలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించిన సిపిఎం నూతన సర్పంచ్ శ్రీ కట్టకూరి ఉపేంద్ర గారిని ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ గారు అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు ముదిగొండ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెప్పించాలని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు ఈయన వెంట బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య పండ్రేగుపల్లి మాజీ సర్పంచ్ పాము సిల్వరాజు వెంకటాపురం బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి షేక్ లాల్ సాబ్ నాగేశ్వరరావు నాయుడు నాగార్జున తదితరులు ఉన్నారు

## ఎల్ పీ జీ ఏజెన్సీల
# చట్ట ఉల్లంఘన

### గోడౌన్లు ఏర్పాటు కు అవసరాలు

-సొంత భూమి (కనిష్టంగా 26.15%ఎఇ 27ఎ%) పట్టణ పరిమితి నుండి 15 కి.మీ దూరంలో ఉండాలి, అన్ని వాతావరణాలకు అనువైనది, ఓవర్ హెడ్ లైన్లు, కాలువలు మొదలైన వాటి కి దూరం గ ఉండాలి.

### గౌడాన్ నిర్మాణం

స్టోరేజ్ షెడ్ (ఉదా. 8000 కిలోలకు 80 చదరపు మీటర్లు) పొడవు 1.5%ఇ% వెడల్పు కంటే ఎక్కువ కాదు.ఎండ నుండి రక్షణ కల్పించే క్లాడింగ్, సరైన వెంటిలేషన్, స్పష్టమైన యాక్సెస్ రోడ్లు మరియు చుట్టూ 3 మీటర్ల భద్రతా మండలం.

### భద్రతా చర్యలు

అగ్ని భద్రత: అగ్నిమాపక యంత్రాలను అమర్చండి, సరైన గ్రౌండింగ్ ఉండేలా చూసుకోండి.

### పర్యవేక్షణ

లీకేజీలను గుర్తించడానికి నిరంతర గ్యాస్ మానిటరింగ్ సిస్టమ్స్ ను ఇన్‌స్టాల్ చేయండి.డాక్యుమెంటేషన్: లేఅవుట్ ప్లాన్‌లు (కొత్త/పాత వాటికి రంగు-కోడెడ్), జిల్లా అధికారం నుండి ఎన్ ఓ సి సూచించిన ఫారమ్‌లలో దరఖాస్తు తయారీదారు సర్టిఫికెట్‌లను సమర్పించలి.నిటారుగా ఉన్న స్థితిలో మరియు వాటిని పడగొట్టలేని విధంగా ఉంచాలి.

### ఎన్ ఓ సి కోసం పరిశీలనలో

దరఖాస్తుదారు భూమ/స్థలాన్ని చట్టబద్ధంగా స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అథారిటీ నిర్ధారించాలిసిలిండర్లలో ఎల్ పీజీ నిల్వ కోసం ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం,ప్రజా భద్రత, ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, స్థలాలు వంటి ఆఫ్‌సైట్ సౌకర్యాలకు సంబంధించి

సైట్‌కు అగ్నిమాపక టెండర్ల ప్రాప్యతతో సహా సమీపంలోని అసెంబ్లీఅత్యవసర పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటారు,ప్రజా భద్రతకు సంబంధించిన ఏదైనా ఇతర విషయం కూడాపరిగణించబడుతుంది.జిల్లా అధికారులు పై విషయాలు పరిసిలన చెసి ఎన్ ఓసి కి ప్రతీ పాదన చెయ్యాలి.

### ప్రమాద కరంగా హెచ్ పి వంట గ్యాస్

పేలుడు పదార్థాలు చట్టం, 2016 గ్యాస్ సిలెండర్ ల నిబంధనలు ఉల్లఘన లో హేపీ గ్యాస్ వారు ముందు ఉన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఈ పరిస్థితి అధికం-ఖమ్మం నగరం లోని నెహ్రూ నగర్ లో 15-15-2 ఇంటి ప్రక్కన 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన కిరణ్ హేపీ గ్యాస్గొడాన్,నివాసాలు వెలిసిన నేటికీ కొనసాగు తొంది. రేకుల షెడ్ లో ఉన్న ఈ గౌడాన్ వద్ద కనీస భద్రత చర్యలు లేవు.లీక్ లు లాంటి వి ఆయితే చట్టప్రకారం ఉండాల్సిన శిక్షణ పొందిన నియత్ర ణ సిబ్బంది లెరు.రోడ్డు పైన స్థాక్పెడతారు.గాలి,వెలుతూ రు లాంటివి సరిగా లేవు.-ముస్తఫా నగర్,గాంధీ చోక్, మమత (ఎస్ ఆర్ విద్య సంస్థ ఎదురుగా) ఉన్న, నిత్యం రద్దీ గ ఉండే గాంధీచౌక్, మధిర లోని హేపీ గ్యాస్ ఏజెన్సి కార్యాలయాలు నివాసాలు మధ్య ఉన్నాయి.కార్యాలయాలు ల్లో 50 పైగా సిలెండర్ లు నిత్యం నిల్వ ఉంచి సరారే చేస్తున్నరు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పరిస్థితి ఉంది.(మరి కొన్ని అక్రమాలు మరో కథనం లో)

## సైన్స్ మ్యూజియం ప్రారంభించేది ఎన్నడు

అన్నారు. సంవత్సర కాలంగా జిల్లా కలెక్టర్లువిద్యాశాఖ అధికారులు మారుతున్నారే తప్ప ఈ సైన్స్ మ్యూజియం ప్రారంభించడంలో జిల్లా ఉన్నత అధికారులు ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ సైన్స్ మ్యూజియాన్ని వెంటనే ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు ఈ మ్యూజియాన్ని తిలకించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెట్టేలా జ్ఞానం పెరుగుతుంది అన్నారు.మ్యూజియంలోని సైన్స్ పరికరాలతో శాశ్విత ప్రయోజనం కలుగుతుంది. చిన్నారుల నుంచి మొదలుకొని హై స్కూల్ విద్యార్థుల వరకు , ఇంటర్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులందరికీ ప్రయోజనం కలిగే ఈ సైన్స్ మ్యూజియాన్ని జిల్లా అధికారులు వెంటనే ప్రారంభోత్సవం నిర్వహించాలి. సైన్స్ మ్యూజియం, ప్లాంటోరియం కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి ప్రయోగాత్మక పద్ధతిలో సైన్స్ పరిజ్ఞానం వికసిల్లేలా ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల మేర జిల్లా నాయకులు గోపి పవన్ గోపి యుగంధర్ నరేష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## కోతులు వెంటపడడంతో గాయాలైన మహిళ



**టి మీడియా, డిసెంబర్ 19 , కూసుమంచి:** గ్రామానికి చెందిన గోలి రాంబాయి బస్టాండ్ సెంటర్ నందు చిరు వ్యాపారం చేస్తూ జీవన కొనసాగిస్తుండగా, షాప్ దగ్గరికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కోతుల గుంపు దాడికి ప్రయత్నించడంతో పరిగెత్తి కింద పడటంతో తీవ్ర గాయాలు అయినాయి. 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**



**టి మీడియా, డిసెంబర్ 19 ,కొత్తగూడెం:**డిసెంబర్ 21వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు క ృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, కోర్టు కానిస్టేబుల్స్, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## ఇంట్లోనే పిల్లలు.. ఊరంతా వెతుకులాట

**-- మిస్సింగ్‌పై వీడిన సస్పెన్స్**



**టి మీడియా, డిసెంబర్ 19 ,ఖమ్మం రూరల్ :** సంకలో పిల్లలను పెట్టుకుని ఊరంతా వెతికారని ఓ సామెత. ఇందుకు తగ్గట్టుగా ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం ఓ సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెంపుల గ్రామానికి చెందిన జంగం సురేశ్ కుమారుడు అలాగే ఆయన ఇంటికి వచ్చిన సోదరి కుమారుడు ఇంటి ముందు ఆడుకుంటున్నారు. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి ముందటికి వచ్చిన చిరు వ్యాపారి దగ్గర బేరం చేసుకుని పనిలో నిమగ్నమయ్యారు. ఈలోగా సదరు పిల్లలు ఆడుకుంటూ ఆడుకుంటూ మెల్లగా ఇంట్లోకి వెళ్లారు.దాదాపు నాలుగు గంటల పాటు అటు సోషల్ మీడియాలో, ఇటు గ్రామంలో, గ్రామ శివారుల్లో పిల్లల కోసం వెతికారు. చివరకు పిల్లల మిస్సింగ్ పై రూరల్ పోలీస్ స్టేషన్ వెళ్లేందుకు సిద్ధపడగా కొందరు గ్రామస్తులు ఇచ్చిన సలహా ప్రకారం తాళం తీసి ఇంట్లో చూడగా పిల్లలు ఇంట్లోనే కనపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కుటుంబ సభ్యులు ఒక్కసారిగా సంతోషం వ్యక్తం చేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

**యూనియన్ పోస్టర్ అవిష్కరణ**



**టి మీడియా, డిసెంబర్ 19, ఖమ్మం రూరల్ :**ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వన్షన్ హాల్లో శనివారం జరిగే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, జక్కంపుడి క ృష?లు అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్క్రాస్ రోడ్ నందు గల సీపీఎం కార్యాలయంలో ‘టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల ‘ పోస్టర్ను అవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. మహసభల్లో జర్నలిస్టుల సమస్యల సాధనకై జిల్లా నాయకులు దిశనిర్ధేశం చేయనున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యైనటువంటి ఇండ్లు, స్థలాలు, అక్రిడేషన్, హెల్త్ కార్డుల తదితర సమస్యల సాధనకై ప్రణాళికలు రచించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ అవిష్కరణలో యూనియన్ నాయకులు కామళ్ల వెంకట్, స్వరూప్, రాధక్రిష?, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ సాగు చిరుధాన్యాలపై అవగాహన



**టి మీడియా, డిసెంబర్ 19, ఇనుగుర్తి:**ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి మహిళా రైతులకు జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సేంద్రీయ సాగు,చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా జీవన్ ఆధార్ సంస్థ సాక్రుబాయి సేంద్రీయ ఎరువులతోనే పంటలను పండించాలని చెప్పారు.గోమూత్రం తో పాటు అవసరమైన వాటితో కషాయాలు తయారు చేసుకోవాలన్నారు. చిరుధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని వాటి ఆవశ్యకతపై వివరించారు. ప్రస్తుతం ఎంతమంది చిరుధాన్యాలను పండిస్తున్నారని ఆరా తీశారు. కార్యక్రమంలో జిఎస్ఏ టీం అరుణ,సోమక్క,కవిత ,కాంతమ్మ,కొమురమ్మ, సుధ మహిళా రైతులు పాల్గొన్నారు.

# కాపాడమ్మా..పెద్దమ్మ తల్లీ

**ఆదర్శం..ముదిరాజుల నిత్య పూజాది క్రతవులు**



**టి మీడియ,డిసెంబర్ 19, ఇనుగుర్తి:**కుల దేవతకు సైతం ప్రముఖ దేవాలయాలలో నిర్వహించే పూజాలు,ధూప దీప నైవేద్యాలు నిత్యం అమ్మవారికి నిర్వహిస్తున్న మహొన్నత క్రతవులు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మతల్లి ఆలయంలో నిర్వహిస్తున్నారు. ఏడాది క్రితం ఆ గ్రామ మాజీ సర్పంచ్ కుల సంఘం నాయకులు నీలం యాకయ్య ఆ సామాజిక వర్గం సహకారంతో నిత్య పూజా నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసి లోకపావని పెద్దమ్మ తల్లికి నిత్య పూజాది కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ముదిరాజు కులంలోని ఒక్కో రోజు ఒక్కో కుటుంబం బాధ్యత తీసుకొని నిత్య పూజలు దూపదీప నైవేద్యాలు సమర్పించడం జరుగుతూ వస్తోంది.ప్రతిరోజు కులస్తులతోపాటు,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడిపంటలు సమ ృద్ధిగా పండాలని జగజ్జననిని వేడుకుంటారు. దీంతో అమ్మవారి కటాక్షం గ్రామం పై ఉండి పచ్చగా కళకళలాడుతోంది.

2వ,సంవత్సరంలోకి అడుగిడిన నిత్య పూజలు

ముదిరాజ్ కుల సంఘం అంతా కలిసికట్టుగా ఉంటూ అమ్మవారికి పూజా కైంకర్యాలు నిర్వహిస్తూ దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకొని శుక్రవారం 2వ, సంవత్సరంలోకి ప్రవేశించాయి.2వ, ఏడాది తొలి రోజు మల్లం శివసాయి పూజలు చేయగా కులపెద్ద పిట్టల ముత్తయ్య,కులసంఘం అధ్యక్షుడు నీలం యాకన్న,ఉపాధ్యక్షుడు మల్లం యాకన్న ,పెద్దమ్మతల్లి నిత్యపూజ నిర్వాహణ కమిటీ ఉపాధ్యక్షులు మల్లం అజయ్, కార్యదర్శి పిట్టల అనిల్, కోశాధికారి అల్లి వెంకన్న ,ప్రధాన కార్యదర్శి బొల్లెబోయిన నవీన్, కమిటీ సభ్యులు పిట్టల లక్ష్మీపతి,దువ్వ ఉప్పలయ్య, అల్లి శ్రీనివాస్, నీలం ఉప్పలయ్య,ఓర ప్రభాకర్,కర్నె శ్రీకాంత్, నలమాస అయిలయ్య, మొగిలి వేణు,అల్లి లక్ష్మీనారి,జినుకల ప్రదీప్,దిలీప్,సందీప్, పిట్టల సాయి, నీలం సుధాకర్,ఓర సుధాకర్ తదితరులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీరి భక్తి,ఐక్యత పరిసర గ్రామాలను ఆకర్షిస్తూ పలువురి ప్రశంసలను అందుకుంటోంది.

# రైతుల సౌలభ్యం కోసమే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

**ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారి**



**టి మీడియ,డిసెంబర్ 19, ముదిగొండ :** ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చింది .గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది .రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీరా?న్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌ లు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రింద తెలిపిన లింకు ద్వారా యాప్ను ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు

## ప్రజల మనసు గెలుచుకున్న వారే నాయకులు

**శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత- రవి**



**టి మీడియా, డిసెంబర్ 19 చింతకాని:** ప్రజల మనసు గెలుచుకున్న వారే నిజమైన నాయకులని శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి పేర్కొన్నారు. ఈనెల 11న జరిగిన తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పందిళ్ళపల్లి సర్పంచ్ గా శ్రీమతి వత్సవాయి పద్మ జానకిరాములు గెలుపొందిన విషయం విధితమే. ఈ సందర్భంగా వత్సవాయి రవి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన పందిళ్లపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి జానకిరాములు, పందిళ్ళపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి లింగం కోటేశ్వరరావు, నాయకులు కొల్లి నారాయణ,బండ్ల రామయ్య, అలవాల అంజయ్య, ఏసు వెంకటేశ్వర్లు, మండే రవి, ఏసు బాబు, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సంఘం నూతన కమిటీ



**టి మీడియా, డిసెంబర్ 19 , మధిర :** మధిర డివిజన్ పరిధిలోని తెలంగాణ రికగ్నైజేడ్ స్కూ ల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆద్వర్యం లో మధిర, శ్రీ నిధి స్కూల్ నందు జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మదిర డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు గా మీ న వో లు లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్లపెనుమర్తి సూర్యనారాయణ ను, ప్రధాన కార్యదర్శిగా మడుపల్లి సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీ జల్లా క ృషా?రావును, ట్రెజరర్ గా మర్లపాడు శ్రీ వెంకటేశ్వర స్కూల్ కరస్పాండెంట్ శ్రీ కాంతాల శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగింది. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు శ్రీ నాజరయ్య గారు ఖమ్మం జిల్లాలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు , పాల్గొన్నారు.

## రెండు చెక్కు బౌన్స్ కేసులలో జైలు శిక్ష

**టి మీడియా, డిసెంబర్ 19 , కొత్తగూడెం లీగల్:** రెండు వేరువేరు కేసులలో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం టౌను మేదర బస్తి కి చెందిన బ్రిజిలాల్ అగర్వాల్ మహాలక్ష్మి త్రిఫ్ట అండ్ క్రెడిట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నడుపుచున్నాడు . సొసైటీలో భాగంగా మధుర బస్తీకి చెందిన జంగం సత్యనారాయణ రూ.1,24,000/- 2013 డిసెంబర్ 16 న తీసుకొని ప్రామిసరీ నోటు వ్రాయించి ఇచ్చాడని నెల వారీగా రూ.5000/- జమ చేయాలని గ్యారెంటీ అగ్రిమెంట్ ఇచ్చారని నెలవారీగా డబ్బులు చెల్లించినందున డబ్బులు డిమాండ్ చేయగా జంగం సత్యనారాయణ 2013 డిసెంబర్ 16న 2017 అక్టోబర్ 1,17వేల రూపాయల 330 రూపాయల గల విలువగల చెక్కు బ్రీజర్ అగర్వాల్ ఇచ్చారని అట్టి చెక్కును 2017 అక్టోబర్ 17న బ్యాంకులో జమ చేయగా చెక్కు బౌన్స్ అయినదని లీగల్ నోటీస్ ఇచ్చినప్పటికీ చెల్లించే అట్టి డబ్బులు చెల్లించ నందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో సాక్షుల విచారణ అనంతరము జంగం సత్యనారాయణ పై నేరం ఎళీళీజువు కాగా, అతనికి ఆరు నెలల జైలు శిక్ష మరియు రూ. 5,000/- జరిమానా రూ.1,95,000/ ల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు. రెండవ కేసులో బ్రిజిలాల్ అగర్వాల్ వద్ద మేదర బస్తీకి చెందిన జీడి కుమార్ 2013 డిసెంబర్ 16న రూ.1,24,000/- నగదు తీసుకొని ప్రాంసరీ నోటు మరియు గ్యారెంటీ అగ్రిమెంట్లు వ్రాయించి ఇచ్చాడని నెల వారి రూ.5,000/- అట్టి డబ్బులు చెల్లించ నందున ఫిర్యాదు దారు డిమాండ్ చేయగా 2015 అక్టోబరు 10 న 1,11930 రూపాయలకు గాను చెక్కు ఇచ్చాడని అట్టి చెక్కును గణేష్ బస్తీ ఎస్బిఐ నందు ఫిర్యాదు దారు దాఖలు చేయగా అట్టి చెక్కు బౌన్స్ కాగా లీగల్ నోటిస్ ఇచ్చిన ప్పటికిని డబ్బులు చెల్లించనందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు సాక్షుల విచారణ అనంతరం జీడి కుమార్ పై నేరం ఎళీళీజువు అయింది. అతనికి ఆరు నెలల జైలు శిక్ష రు .5,000/- జరిమానా ,1,95,000/- రూపాయల నష్టపరిహారం పిర్యాదు దారునికి చెల్లించాలని తీర్పునిచ్చారు.